RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

TV4 తెలుగు

రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
7382966665
7382566600

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 135 ఆదివారం మార్చి 9 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# శ్రీ వాణి స్కూల్లో

## ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు




-భారత్ నగర్ లోని శ్రీవాణి స్కూల్లో మహిళా దినోత్సవం ఘనంగా
- ఉపాధ్యాయురాలు ఉపన్యాసాలతో , మహిళ హక్కుల పై ప్రసంగించారు
-మహిళ పట్ల ఉన్న వివక్షను బద్దలు కొట్టడమే ఈ ప్రత్యేక దినోత్సవం
-మహిళ అంటే కేవలం ప్రేమ సహనం త్యాగమే కాదు
-అన్ని రంగాల్లో నాణ్యత సామర్థ్యం
-మహిళ ఒక చైతన్య దీప్తి ఓడిని బడిగా మలిచి ఉపాధ్యాయుని అవుతుంది
-పిల్లలకు విద్యబుద్ధులు చెప్తుంది ఆడిదంటే ఆదిశక్తి
-ఎందరికో స్ఫూర్తినిస్తోంది ఒక మహిళగా లోకాన్ని మేల్కొల్పుతోంది
-ఆడది అబల కాదు సభలని నిరూపించింది తన ప్రతిభను ప్రపంచ దేశాలకు చాటింది
-ఆడది నిరంతరం శ్రమిస్తూ విశ్రమించలేని ఈ యంత్రంలా పనిచేస్తూ నలుగురికి స్ఫూర్తిదాయకమైంది మహిళా దినోత్సవ శుభాకాంక్షలు




మనప్రజాప్రతినిధి//సిద్దిపేటటౌన్:మహిళ సృష్టికి మూలం ఆమె లేకపోతే ఈ సృష్టి లేదు అలాంటి ఆమె కుటుంబానికి వెన్నుముక అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు తల్లిగా భార్యగా సోదరిగా కుమార్తెగా ఎన్నో భిన్న పాత్రలతో బిడ్డ కనులు తెరిచిన క్షణం నుంచి కడుపు నింపి కంటికి రెప్పలా కుటుంబాన్ని కాపాడుకునేలా ప్రకృతి మనకు ప్రసాదించిన గొప్ప వరం మహిళ తన కుటుంబం కోసం జీవితాంతం సెలవు అనేది లేకుండా శ్రమిస్తుంది.అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల కోసం ప్రత్యేక ఏర్పాటుచేసిన దినోత్సవం అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళ కష్టాలు గుర్తింపుగా ప్రత్యేక దినోత్సవంగా నిర్వహించుకుంటారు. ఎంతో మంది మహిళలు తమ హక్కుల కోసం పోరాటం చేశారు ఆ పోరాట ఫలితమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం. స్థానిక సిద్దిపేట పట్టణం భారత్ నగర్ లోని శ్రీవాణి స్కూల్లో శనివారం రోజున మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని ఉపాధ్యాయురాలు ఉపన్యాసాలతో , మహిళ హక్కుల గురించి తెలిపారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఉద్దేశం ముఖ్యంగా లింగ సమానత్వం మగవారికి ఎక్కువ జీతం ఎక్కువ విలువ ఎలా ఇస్తారో మహిళలు కూడా ఎలాంటి పక్షపాతం లేకుండా వారు సమానంగా జీతాన్ని, ఇవ్వాలన్నది




దీని ప్రధాన ఉద్దేశం ప్రపంచంలో మహిళ పట్ల ఉన్న వివక్షను బద్దలు కొట్టడమే ఈ ప్రత్యేక దినోత్సవ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అనంతరం డైరెక్టర్ సి.హెచ్.సత్యం ఉపాధ్యాయురాల సమక్షంలో. ఆటల పోటీలు నిర్వహించి, మహిళలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు . అనంతరం వారికి మెమొంటో అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృపాకర్ ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.



# టైనీ లెర్నర్స్ ప్లే స్కూల్ లో ఘనంగా ఉమెన్స్ డే వేడుకలు

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట:సిద్దిపేట పట్టణంలో గల టైనీ లర్నర్స్ ప్లే స్కూల్ లో ఘనంగా ఉమెన్స్ డే వేడుకలు నిర్వహించడం జరిగింది. పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో చిన్నారులు వారి తల్లులతో ఆటలాడుతూ వారికి గిఫ్టులు ఇవ్వడం జరిగింది, అదేవిధంగా చిన్నారుల తల్లులు మాట్లాడుతూ ఉమెన్స్ డే నిర్వహించడం చాలా అభినందనీయమని ఇలాంటివి నిర్వహించడం వలన పిల్లల్లో చిన్నప్పటినుండే పెద్దలపట్ల, స్త్రీల పట్ల, సమాజం పట్ల గౌరవం పెంపొందడం జరుగుతుంది అని చాలా సంతోషం వ్యక్తం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమని జీలరెగ్యులర్గా తన కొడుకు ఈ ప్లే స్కూల్ కు వెళ్తున్నాడని ఈ స్కూల్ చాలా అద్భుతంగా ఉందని ప్రిన్సిపల్ లక్ష్మీ భవాని





మేడంలిచిన్నారులందరినీ చాలా అద్భుతంగా చూసుకుంటదని కొనియాడారు... స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మీ భవాని మేడం మాట్లాడుతూ మా ప్లే స్కూల్లో చిన్నారులకు ప్రతి కార్యక్రమం నిర్వహిస్తూ దానికి సంబంధించిన విషయాలు చెబుతూ వారికి చిన్నప్పటినుండే మంచి మంచి విషయాలపై అవగాహన కల్పిస్తూ ఉంటామని చెప్పారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన చిన్నారులకు వారి మాతృమూర్తులకి మరియు టీచర్లకి అభినందనలు తెలిపారు.



స్టేట్ బ్యూరో ఫిబ్రవరి 14 మెదక్ టుడే (తెలుగు దినపత్రిక ):ఎంతో పటిష్టమైన రవాణా శాఖని అంగట్లో అమ్ముతున్నా జహీరాబాద్ ఆర్టిఏ చెకపోస్ట్ అధికారులు. ఆమ్యామ్యాలా మత్తులో జోగుతున్న ఆర్టిఏ సిబ్బంది లక్షల్లో జీతం అయినా సరిపోక చేతి వాటం చూపిస్తున్న చెక్ పోస్ట్ సిబ్బంది. తిలాపాపం తలా పిడికెడు అన్న చందంగా ఆర్టిఏ చెక్ పోస్ట్ అధికారులు తీరు జిల్లాలో జాడ లేని ఏసీబీ అధికారులు. లబోదిబోమంటున్న తెలుగు రాష్ట్రాల లారీ డ్రైవర్లు. వివరాల్లోకి వెళ్తే జహీరాబాద్ చెక్ పోస్ట్ సంగారెడ్డి జిల్లా ఆర్టిఏ చెక్ పోస్ట్ లో అడుగడుగునా అవినీతి లారీ డ్రైవర్లను జలగల్లా పిలుస్తున్న చెక్ పోస్ట్ సిబ్బంది ఆ చెక్ పోస్ట్ లో అన్నీ ఉన్న ఒక పచ్చ నోటు సమర్పించుకోవాల్సిందే లేదా లారీ డ్రైవర్ల గతి అధోగతి తెలంగాణ నుంచి మహారాష్ట్రకు మహారాష్ట్ర నుంచి తెలంగాణకు వచ్చే వాహనాలకి టీ పి టెంపరరీ పర్మిట్ ఉన్నప్పటికీ ఇన్సూరెన్స్ తదితర కాగితాలు వే బిల్లులు అన్నీ ఉన్నప్పటికీ పచ్చ నోటు సమర్పించుకోవాల్సిందే అలాగే వాహనాలకు కూడా అదే పరిస్థితి మెదక్ టుడే (తెలుగు దినపత్రిక) కొందరు లారీ డ్రైవర్లను అడిగి వివరణ కోరగా వారు చెబుతున్న విధానాన్ని బట్టి అర్థమైంది ఏమిటంటే సంగారెడ్డి చెక్పోస్ట్ దాటాలి అంటే కచ్చితంగా 600 నుంచి 1200 రూపాయలు సమర్పించుకోవాల్సిందే అలా ఒక రోజుకి సుమారుగా మూడు నుంచి నాలుగు వేల వాహనాలు ఆర్టిఏ బార్డర్ చెక్ పోస్ట్ దాటుతుంటాయి మెదక్ టుడే (తెలుగు దినపత్రిక ) ప్రత్యేక కథనంలో భాగంగా సంగారెడ్డి ఆర్టిఏ చెక్ పోస్ట్ లో సుమారుగా ఒక రోజుకి అక్రమ ఆదాయం 100000 /- నుంచి 150000/- లక్షల రూపాయలు పై మాటే



